# ఫూల్స్!!

★

రచన ;

శ్రీ పేరిచర్ల రామకృష్ణరాజు



(రచయిత)

అతని కళ్ళు ఎర్రని అగ్నిగోళాల్లా మెరుస్తున్నాయ్! అతనిలో ఆవేశం పొంగి పొర్లుతుంది. ఏదో తెలియని కసి. ఎవరిమీధి కాదు...ఈ సమాజంమీదే!

కాలయముడులా వున్నాడు త్రినేత్రుడిలా మండుతున్నాడు 'శంకర్! ఆవేశాన్ని తగ్గించుకో' ఫ్రెండ్ని వారిస్తున్నాడు హరి.

'ఈ ఆవేశం తగ్గేది కాదురా మరింత ఉప్పొంగేది. సాగర కెరటాల్లా నిరంతరం ఉండేది. నా ఆవేశం తగ్గితే నా ఆశయాలు ఉండవు. ఈ సమాజంలో కుళ్ళుపోయేంత వరకు నాలో ఆవేశం తగ్గదు. ఈసమాజంలో పుట్టడం మన దౌర్భాగ్యం, ఈసమాజంలో అందరూ ద్రోహులే, అందరూ నరరూప రాక్షసులే'

'ఏం చేసిందని సమాజంమీద అలా విరుచుకుపడుతున్నావ్'

'అన్నీతెల్సి నీవిలా అడగటం సమంజసంగా లేదు'

'సమాజం సమాజం అంటూ ఆవేశపడుతున్నావ్. సమాజంలో నీవూ ఓవ్యక్తిని, నీభాగస్వామిని కాని...అందరిలా నాకూ సమానత్వం ఉందా...అందరినీ వ్యక్తిగా గౌరవిస్తుందా...అందరినీ సుఖంగా ఉండనిస్తుందా ఈ సమాజం? మాట్లాడవేం?' కోపంగా చూసాడు వాడివైపు శంకర్.

'నిజమే ఈ సమాజం అందరికీ తగిన న్యాయంచేయటం లేదు. విప్లవంవస్తే అది నెరవేరుతుందంటావా?'

'విప్లవ సూర్యుడే ఉదయిస్తే వాటికిరణాలు అందరికీ సమంగా పంచగలదు బ్రతకగలరు.

'శంకర్! విప్లవం నీ ఒక్కడి ద్వారా సాధ్యపడదు. విప్లవజ్యోతికి ఎంతమంది వారసులున్నా, భగత్‌సింగ్‌కి ఎంతమంది తమ్ముళ్ళున్నా విప్లవాన్ని తీసుకురాలేరు. ఆమహానుభావులంతా 'విప్లవం' అనేపేరు మిగిల్చి పోతున్నారే తప్ప విప్లవసమాజాన్ని మిగల్చలేక పోతున్నారు. విప్లవం కోసం ఎంతోమంది పాటుబడ్డారు.

చెరబండరాజు, శ్రీశ్రీలాంటి వాళ్ళుకుండా ఎన్నోకష్టాలు పడ్డారు. వారందరినీ ఈసమాజం విస్మరించింది. విప్లవం అంటే రక్తపాతమనే చాలామంది నమ్మకంవల్ల నమ్మిస్తున్నది. విప్లవకారులు కావటంవల్ల. కాని విప్లవమంటె కొత్తమార్పు అని సమాజానికి తెలియక పోవటం వల్ల.

'హరీ! నీ సుధీర్ఘ ఉపన్యాసాన్ని ఆపుతావా? విప్లవానికి నిర్వచనంతెలీని నీవు విప్లవం గురించి మాట్లాడకు, అందరూ సమానంగా ఉండగలగడమే విప్లవలక్ష్యం. రక్తపాతం సృష్టించడం విప్లవకారుల అభిమతంకాదు. ఈ నీచపు సమాజాన్ని వెలివేయులు ఈ నీచపు ప్రజాసౌమ్యాని సరిదిద్దాలి.

'ఆవేశం తగ్గించుకో శంకర్. సమాజాన్ని ఇంతకు దూషిస్తున్నావ్. ఈ సమాజంలో మంచివారేలేదా దర్మాన్ని న్యాయాన్ని కాపాడే వారేలేరను కుంటున్నావా డబ్బున్నవారంతా క్రూరులూ కారు, బీదవారంతా మంచివారూ కాదు మంచిచెడు అనేవి ఏసమాజంలోనైనా ఉంటుంది.

(తరువాయి 40వ పేజీలో)

కవితా! అలామాట్లాడకే నేను భరించలేను.

నామాటల్ని నువ్వు భరించలేవు కానీ, కానీ నువ్వువేరే అతనిని పెళ్ళిచేసుకొంటున్నావని తెలిసి రాజు ఈ నిజాన్ని భరించాలికదూ! పావనీ! పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఓ చల్లని నీడను నువ్వు పోగొట్టుకొంటున్నావ్. అంతేకాదే అతనిగుండెల్లో అరని చిచ్చును రేపుతున్నావు. ఒకవేళ మీ బావకి ఏదైనా జరిగితే నువ్వే, నువ్వే కారకురాలివి.

కవితా!

ఛ, నువ్వింత కఠినురాలువి అనుకోలేదు. ఎల్లుండి పెళ్ళిపీటల మీద నిశ్చింతగా కూర్చో, కానీ, కాని పావనీ ఆపెళ్ళి పీటలు రాజు జీవితాన్ని బలితీసుకొంటున్న వధ్య స్థానంలాంటి వని గుర్తుంచుకో. చదువుకోను స్వేచ్ఛలేదు,

(37వ తరువాయి)

ఎంతసేపూ సమాజాన్ని దూషించాలని చూసావేగాని, సమాజ శ్రేయస్సుకు మార్గం ఆలోచించావా ఈ సమాజంలో ఉంటూ వెన్నుపోటు పొడవడతున్న మాట... ఇంకాచెప్పుకు పోతున్నాడు హరి.

సరిగ్గా అదే సమయంలో-

వీరిద్దరి సంభాషణనూ మొదటి నుంచీ వింటున్న ఇద్దరు కానిస్టేబుల్స్ వీళ్ళ వద్దకు వచ్చారు.

ఇద్దరూ ఒకేసారి కంగారు పడ్డారు. ఒకేసారి కానిస్టేబుల్స్ ప్రత్యక్షంకావటంతో-

'ఉగ్రవాదులు, విప్లవకారులు ఎక్కడో పంజాబ్‌లోనే ఉన్నారనుకున్నాం. ఇక్కడే ఉన్నారన్నమాట. ఈ సమాజానికి చీడపురుగులు ఎవరోకాదు మీరేంనడవండి స్టేషన్‌కి' లాటీనిగాలిలో ఊపుతూ అన్నాడు మొదటి కానిస్టేబుల్,

'ఇలాంటి విప్లవ కారుల్ని పట్టడంవల్ల మనకు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది' రెండో కానిస్టేబుల్ ఆశగా అన్నాడు.

'విప్లవ కారులం కాదయ్యాబాబు రేపటి నాటకానికి రిహాల్స్ చేస్తున్నాం' కంగారుపడిపోతూ చెప్పారు.

'పొద్దుటే ఎవరి మొహం చూసామొ ఏమిటో ఒక కేసూ తగలటం లేదు' తెగబాధపడిపోతూ వెళ్ళిపోయారు పాపం కానిస్టేబుల్స్.




పెళ్ళి చేసుకొనేవాడిని నిర్ణయించుకొనే స్వాతంత్ర్యంలేదు. ఎందుకు, ఎందుకు? ఈ బ్రతుకునీకు ఇంతకాలం భారతీయులందరికీ స్వాతంత్ర్యం వచ్చింది అనుకొన్నాను. కానీ పావనీ ఇప్పుడు తెలుస్తున్నదే ఆడదానికి నోరువిప్పే స్వేచ్ఛకూడా లేదని. వెళ్ళిపోవె వెఱ్ఱి పావని కళ్ళలో నిర్మలతే నీకు కావాలి. కన్నవారికి భయపడి తన బ్రతుకున్సు బలిపెట్టుకొంటున్న అవివేకురాలుకాదు నా పావని.

O O O

ఏమిత్రా మధు మరలా కొత్తపెళ్ళి కొడుకయ్యావు?

వ్యాపారంలో బాగానష్టంవచ్చిందిరా! అందుకే జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలంటే రెండోపెళ్ళి చేసుకోక తప్పదు అనుకొన్నాను, చేసుకొన్నాను. యాభైవేలు నాచేతికొచ్చాయి.

మధూ! రెండు పడవలలో కాళ్ళుపెట్టి ప్రయాణం చెయ్యడం ఎప్పటికైనా ప్రమాదయే. నాకెప్పుడో ఆవిషయం తెలుసోయ్. డబ్బుకోసం పావనిని చేసుకొన్నాను. ఆ అవసరం తీరింది వదిలేస్తాను.

అదేమిత్రా! మధ్యలో పావని అన్యాయమైపోదా! అయినా పెద్దవాళ్ళు వూర్కొంటారా! నిన్ను రచ్చకీడ్చరు.

ఇలాంటి గొడవలు వస్తాయని ముందుగానే వూహించాను కాబట్టే గుడిలో పెళ్ళిజరిపించాను. పావని నాన్నకి తప్ప ఈ పెళ్ళి ఎవ్వరికి ఇష్టంలేదట. అందుకే ఆయన తప్పఎవ్వరూ పెళ్ళికి రాలేదు. పూజారి మనవాడే. సాక్ష్యమే లేదుగా పెళ్ళి అయినట్టు. కాదుకూడదు అంటే వుందిగా కిరోసిన డబ్బా.

ఒరేయ్ మధూ! చాలా అన్యాయంగా మాట్లాడుతున్నావురా! కాసుకోసం మొదటి భార్యను పుట్టింటికి పంపావు. ఆమెవెల్లిన మరునాడే పెల్లచేసుకొని మరో బిడ్డకి తండ్రివి